క్లుప్తంగా

ఎన్‌సీసీతో క్రమశిక్షణ


మాట్లాడుతున్న దానియల్ లార్జం

కోరుట్ల: ఎన్‌సీసీతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని ఎన్‌సీసీ కరీంనగర్ 9వ బెటాలియన్ కమాండింగ్ అధికారి దానియల్ లార్జం అన్నారు. పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. ఎన్‌సీసీతో క్రమశిక్షణ, దేశభక్తి, నిజాయితీ, నైతికత అలవాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో సుబేదార్ మేజర్ సాగర్‌సింగ్, స్కూల్ ప్రెసిడెంట్ ఎంఏ.కిజర్, కరస్పాండెంట్ ఎంఏ గఫార్, ప్రిన్సిపాల్ గోపి మరాసి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ


సరుకులు అందజేస్తున్న ఎస్సై అజయ్

రాయికల్: మండలంలోని వస్తాపూర్‌కు చెందిన చిన్నభూమయ్య ఇల్లు ఇటీవల దగ్ధంకాగా ఇంట్లోవారు నిరాశ్రయులయ్యారు. ఎస్సై అజయ్‌కుమార్ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు అభినందించారు.

రూ.5.50 లక్షలు పట్టివేత


నగదు చూపుతున్న ఎస్సై నవీన్‌కుమార్

మల్లాపూర్(కోరుట్ల): మండలంలోని ఒబులాపూ ర్ చెక్‌పోస్టు సమీపంలో బుధవారం అర్ధరాత్రి నిర్వహించిన తనిఖీల్లో రూ.5.50 లక్షలు పట్టుకున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఎన్నికల విధుల్లో భాగంగా చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి బైక్‌పై రూ.5.50 లక్షలు తరలిస్తూ పట్టుబడ్డాడు. సరైన పత్రాలు చూపించకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకొని, గ్రీవెన్స్ సెల్‌కి అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రాజు, కానిస్టేబుళ్లు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి శివారులో రూ.70 వేలు..

మెట్‌పల్లిరూరల్: మేడిపల్లి శివారులోని ఇబ్రహీంపట్నం క్రాసింగ్ సమీపంలో గురువారం ఓ కారులో తరలిస్తున్న రూ.70 వేలను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. సదరు వ్యక్తి ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో డబ్బులను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎఫ్‌ఎస్‌టీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు.

మద్యం పట్టివేత

సారంగాపూర్(జగిత్యాల): బీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లిలో ఓ వ్యక్తి బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడని తెలిసి, పోలీసులు గురువారం దాడి చేశారు. 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతంపవార్ తెలిపారు.

కల్వర్టుపై గుంతలు



మల్యాల: మండలకేంద్రం నుంచి సర్వాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో మల్యాల శివారులోని కల్వర్టుపై గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టుకు ఇరువైపులా రెయిలింగ్ లేకపోవడంతో కల్వర్టు మధ్యలో గుంతలుపడి ఏళ్లు గడుస్తున్నా అధికారులు స్పందించడం లేదు. రాత్రి పూట సర్వాపూర్ వెళ్లే వాహనదారులు గుంతలోపడి ప్రమాదాలబారిన పడిన సంఘటనలున్నాయి. అధికారులు తాత్కాలిక మరమ్మతు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.


సారంగాపూర్ : దుబ్బరాజన్న ఆలయం వద్ద బతుకమ్మలతో మహిళలు


రాయికల్ : రామాజీపేటలో బతుకమ్మలతో మహిళలు


జగిత్యాలరూరల్: : జాబితాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సారంగాపూర్ : చిత్రవేణి గూడెంలో..

సద్దుల సంబురం


రాయికల్: అల్లీపూర్‌లో భారీ బతుకమ్మ

జిల్లాలోని పలుచోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగాపేర్చి రామరామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ మహిళలు, యువతులు చిన్నారులు ఆడిపాడారు. అనంతరం చెరువులు కుంటల్లో బతుకమ్మలు నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యుద్దీపాలు, తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు.

– జగిత్యాల రూరల్/ కోరుట్ల రూరల్/ ధర్మపురి/ ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి/ మెట్‌పల్లి రూరల్/ మల్యాల/రాయికల్ /కథలాపూర్ /సారంగాపూర్:


కథలాపూర్: : తాండ్ర్యాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కోరుట్ల రూరల్: పైడిమడుగులో ..


ధర్మపురి : రాజారాంలో..


జగిత్యాలరూరల్: బతుకమ్మతో యువతి


కథలాపూర్: : దూలూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కథలాపూర్: గంభీర్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న ప్రతిమ ఆసుపత్రి వైద్యురాలు చెన్నమనేని దీప


మల్లాపూర్ : సిరిపూర్‌లో ..


మెట్‌పల్లిరూరల్ : బతుకమ్మలతో మహిళలు


ఇబ్రహీంపట్నం : వేములకుర్తిలో బతుకమ్మలతో మహిళలు


మల్యాల : పోతారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సారంగాపూర్: కోనాపూర్‌లో..


మెట్‌పల్లి: వెల్లుల్లలో భారీ బతుకమ్మతో మహిళలు

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


ఊట్‌పెల్లిలో ప్రచారం చేస్తున్న లోక బాపురెడ్డి

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లి, ఊట్‌పెల్లి గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సర్పంచ్ గజ్జెల స్వామి, నాయకులు ఏజీబీ మహేందర్, పొలాస దేవయ్య, రవి, మొలిగె శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని పలుగ్రామాల్లో గురువారం నియోజకవర్గం మంత్రి ఈశ్వర్‌కు మద్దతుగా నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెగడపల్లి, దోమలకుంట. అయితిపల్లి గ్రామాల్లో ఇంటింటా ఇంటాంటా తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు కరుణాకర్‌రావు, అంజి, సత్యనారాయణరెడ్డి, స్వామి, ప్రవీణ్ రావు, లక్ష్మీనారాయణ, సాగర్, శ్రీనివాస్, శంకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.


పెగడపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

బోధన సులభంగా సాగాలి



సారంగాపూర్: సులభ రీతిలో బోధిస్తేనే విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమవుతాయని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి నారాయణ తెలిపారు. గురువారం బీర్‌పూర్ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రామకృష్ణ ఉన్నారు.

మద్యం అమ్మకాలపై కొరడా

జగిత్యాలక్రైం: జిల్లాలో మద్యం అమ్మకాలపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. గతనెల 9 నుంచి 25వరకు మొత్తం 74 గుడుంబా నేరాలను గుర్తించి 16 మందిని అరెస్ట్ చేశామని, 244 లీటర్ల గుడుంబా, 110 కిలోల బెల్లం స్వాధీనం చేసుకుని 16,890 లీటర్ల పానకం ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ఐదు వాహనాలను సీజ్ చేశామని, 18 బెల్టుషాపులపై కేసులు నమోదు చేసి 17 మందిని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.

లేగదూడకు బారసాల



సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో గురువారం ఓ లేగదూడకు బారసాల నిర్వహించారు. గ్రామానికి చెందిన భైరవేని సత్యనారాయణగౌడ్, భాగ్యలక్ష్మీ దంపతుల ఆవు ఇటీవల లేగదూడ(మగ)కు జన్మనిచ్చింది. 21రోజులు కావడంతో దానికి కొత్త వస్త్రాలు ధరింపజేసి శివగా నామకరణం చేశారు. బారసాల చేసిన సత్యనారాయణ దంపతులను గ్రామస్తులు అభినందించారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు



అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

జగిత్యాలక్రైం: మహిళలు, యువతుల రక్షణకు షీటీం ప్రత్యేక చర్యలు చేపడుతోందని షీటీం ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అకాడమిక్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల హక్కులు, రక్షణతోపాటు యువతులు, విద్యార్థినులకు ఎలాంటి సమస్యలున్నా 87126 70783 షీటీం నంబరుకు సంప్రదించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుళ్లు మంజుల, సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమావేశమైన పూర్వ విద్యార్థులు

కోరుట్ల: పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో చదివిన 1997–98 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, పోతుగంటి వెంకటేశ్వర్లు, సంజీవారాణి, భారతి, సరస్వతి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తోట ఆంజనేయులు, తిరుమల్, నరేందర్, రఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండలంలోని కుస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 2002–03లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండలకేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్‌లో జరిగింది. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకొని పాఠశాలలో చదివిన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంగం దినేశ్, రంజిత్, నవీన్, మహేశ్, బాలకృష్ణ, రజిత, సౌజన్య, ప్రత్యూష, ముత్తన్న, రాకేశ్, నరేశ్, పోశెట్టి, స్రవంతి, రజిత, జ్యోతి, మమత, లింగం, విజయ్, సుగుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పౌష్టికాహార లోపం అధిగమించేందుకే అల్పాహారం


సాతారం ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం అందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

మల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకే 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని' ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీనివాస్, గంగాధర్ అన్నారు. గురువారం మండలంలోని వీవీరావుపేట జెడ్పీ హైస్కూల్‌తో పాటు సాతారం, మొగిలిపేట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి 'అల్పాహార పథకాన్ని'' ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికాహార లోపంతో బాధపడకుండా ఉండొద్దనే కార్యక్రమం ప్రభుత్వ లక్ష్యమన్నారు. పోషక విలువలతో కూడిన అల్పాహారం విద్యార్థులకు అందించడంతో తరగతి గదుల్లో చురుగ్గా వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమాలలో ఉపాధ్యాయులు కట్ట భూమేశ్వర్, సుమిత్రాదేవి, నర్సింగరావు, అంకం దామోదర్, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లికి చేరిన ప్రచార రథయాత్ర

మెట్‌పల్లి: తిరుపతి నుంచి ప్రారంభమైన కోటి హనుమాన్ చాలీసా ప్రచార రథయాత్ర గురువారం మెట్‌పల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక వాసవీ ఆలయం వద్ద ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి మైలారపు లింబాద్రి, సంఘం పట్టణాధ్యక్షుడు రాములతో పాటు లవ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


రథయాత్రకు స్వాగతం పలుకుతున్న ఆర్యవైశ్యులు

బీరు బాక్స్‌లు స్వాధీనం



కోరుట్ల రూరల్: యూసుఫ్‌నగర్ సమీప మెట్‌పల్లి మండలంలోని చింతలపేట రోడ్డులో గల ఓ కూల్ డ్రింక్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు గురువారం పట్టుకున్నారు. 21 బీరు బాక్స్‌లు, 10 బీరుసీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ పోలీసులు రాజేందర్, సురేశ్‌కుమార్, పవన్ పాల్గొన్నారు.